క్రీడలతో ఆరోగ్యవంతమైన సమాజం

• ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: క్రీడలతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించవచ్చని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో బుధవారం 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. క్రీడా సామగ్రి పరిశీలించారు. తన కుమారుడు కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డి బౌలింగ్ చేయగా ఎమ్మెల్యే కేతిరెడ్డి బ్యాటింగ్ చేసి ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు సెల్‌ఫోన్‌కు బానిసలై విద్యార్థులు క్రీడా మైదానాన్నే మరిచిపోయారన్నారు. ధర్మవరంలో క్రీడల అభివృద్ధి కోసం మైదానాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశామన్నారు. 'ఆడుదాం ఆంధ్రా'లో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్మవరం టౌన్‌లో 433 టీంలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ప్రతి సచివాలయానికి రెండు క్రీడా కిట్లు అందించామని వివరించారు. సచివాలయం పరిధి, మండలస్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిల్లో పోటీలు నిర్వహించనున్నామని చెప్పారు. నియోజకవర్గస్థాయిలో మొదటి బహుమతి రూ.35 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.5 వేలు, జిల్లాస్థాయిలో మొదటి బహుమతి రూ.60 వేలు, ద్వితీయ బహుమతి రూ.30వేలు, తృతీయ బహుమతి రూ.10వేలు, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి రూ.5లక్షలు, ద్వితీయ బహుమతి రూ.3లక్షలు, తృతీయ బహుమతి రూ.2లక్షలు చొప్పున నగదు బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వైస్ ఛైర్మన్‌లు వేముల జయరామిరెడ్డి, షంషాద్‌బేగం, కమిషనర్ బండి శేషన్న, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, నీలూరి ప్రకాష్, సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కడప రంగస్వామి, బ్రహ్మయ్య, గజ్జల శివ, రమాదేవి, కత్తె ఆదిలక్ష్మి, మారుతి, బాలం ఓబులమ్మ, మేడాపురం వెంకటేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, నాయకులు చాంద్‌బాషా, కాచర్ల అంజి, ఈశ్వర్‌రెడ్డి, తోపుదుర్తి వెంకట్రాముడు, భాస్కర్‌రెడ్డి, కత్తె పెద్దన్న, కాలంగి శీన, చింతా భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ ఏఈలు హరీష్, ప్రతాప్, కళావతి, శిరీష, ఎంఈఓ గోపాల్ నాయక్, మున్సిపల్ మేనేజర్ ఆనంద్‌కుమార్, డీఈలు ప్రకాష్, వీరేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.


బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


బౌలింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కుమారుడు సూర్యప్రతాప్‌రెడ్డి

కొనసాగుతున్న క్రీడా పోటీలు

బత్తలపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'ఆడుదాం–ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ మాజీ మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, పోట్లమర్రి సర్పంచు అక్కిం దామోదర్ అన్నారు. బుధవారం రెండో రోజు క్రీడా పోటీలు కొనసాగాయి. మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో పోటీలను నిర్వహించారు. గ్రామస్థాయిలో పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. పోట్లమర్రి పంచాయతీ పరిధిలోని గంటాపురం గ్రామాలకు చెందిన యువకుల మధ్య క్రికెట్ పోటీలు జరిగాయి. మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, సర్పంచు అక్కిం దామోదర్‌లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడాకారులు రెండింటినీ సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులు, నాయకులు లింగమయ్య, దినేష్‌కుమార్‌రెడ్డి, నరేంద్రరెడ్డి, కొంకా ప్రసాద్, గువ్వల రమేష్, నరసింహారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం

తాడిమర్రి: క్రీడలతో మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందని ఎంఈఓ కృష్ణమోహన్ పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 'ఆడుదాం–ఆంధ్రా' ఆటల పోటీల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వ్యాయామ ఉపాధ్యాయులతో కలసి గ్రామంలోని యువతకు వాలీబాల్, కబడ్డీ, బ్యాట్మింటన్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పీడీలు వేణుగోపాల్, గౌసియా, గోవిందప్ప, పీఆర్ ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని దొరిగిల్లు, ఏబీపల్లి తండాలలో బుధవారం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలికి తీయడానికి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఎంఈఓ రమణప్ప, సర్పంచ్ కుళ్లాయప్ప నాయక్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, మునిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

పుట్టపర్తి అర్బన్: మానసిక ఉల్లాసానికి క్రీడా పోటీలు దోహదం చేస్తాయని ఎంపీపీ ఏవీ రమణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీనరసమ్మ, ప్రత్యేకాధికారి సుభదాస్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండలం జగరాజుపల్లిలోని మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేసి క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తేజ పరిచారు. వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు చాలా ముఖ్యమన్నారు.

☛ పుట్టపర్తి మండలం పెడపల్లిలో సర్పంచ్ మంగ్లీబాయి, సొసైటీ అధ్యక్షురాలు ఉషారాణి, హెచ్‌ఎం రామచంద్రారెడ్డి తదితరులు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో అగ్రి బోర్డ్ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ చిన్నపెద్దన్న, ఎంపీడీఓ నాగేశ్వరరెడ్డి, ఆఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

నల్లచెరువు: మండల పరిధిలోని ఉబిచర్ల, ఎం అగ్రహారం పంచాయతీల్లో 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు రెండో రోజూ కొనసాగాయి. బుధవారం క్రికెట్ పోటీలకు ఎంపీపీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హైదర్‌వలి ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు షీల్డ్ అందజేశారు. కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, సానేహరినాథ్‌రెడ్డి పవన్ కుమార్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


దాడితోటలో పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం


జగరాజుపల్లిలో విద్యార్థులకు క్రీడా పరికరాలు అందజేస్తున్న అధికారులు


పోటీలను ప్రారంభించిన బగ్గిరి బయపరెడ్డి, సర్పంచు అక్కిం దామోదర్

వచ్చే ఎన్నికల్లో విజయదుందుభి మోగిద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

• ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపు

పుట్టపర్తి: వచ్చే ఎన్నికల్లో పుట్టపర్తి నియోజకవర్గంలో విజయదుందుభి మోగిద్దామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన పుట్టపర్తి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసి సీఎం జగన్‌కు కానుకగా ఇద్దామన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చేసినట్లుగా జన్మభూమి కమిటీల పేరుతో వైఎస్సార్‌సీపీ నేతలు దోచుకోలేదన్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు జగనన్న ఆదేశాలతో పథకాలను లబ్ధిదారులకు చేర్చారని కొనియాడారు. సీఎం జగన్ చలవతో నియోజకవర్గంలో రూ.864 కోట్లతో 193 చెరువులను హంద్రీ–నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలతో నింపేందుకు జనవరిలో యజ్ఞంలా పనులు చేపడతామన్నారు. ప్రతి మండలంలో రైతులతో కలిసి పాదయాత్ర చేపడతామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల జగన్‌కు ఎంతో ప్రేమ ఉందన్నారు. అధికారంలోకి వస్తూనే గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి లక్షా 35 వేల మంది ఉద్యోగులను నియమించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్‌సీ అమలు చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీలను చిన్న చూపు చేసేదని, సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.7 వేల నుంచి రూ.11,500కు జీతాలు పెంచారని గుర్తు చేశారు. ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం రూ. 3 వేలు ఇచ్చేదని, ప్రస్తుతం రూ.10 వేలకు పెంచామన్నారు. వైద్య శాఖలో వేల పోస్టులు భర్తీ చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు.

అభివద్ధి పథంలో పుట్టపర్తి..

సీఎం జగన్ సహకారంతో పుట్టపర్తి నియోజకవర్గాన్ని నాలుగున్నరేళ్లలో ఎంతో అభివద్ధి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు 193 చెరువులను నింపుతామన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను సిమెంట్ రోడ్లు వేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 3 జాతీయ రహదారులు మంజూరయ్యాయన్నారు. ముదిగుబ్బ–బుక్కపట్నం–పుట్టపర్తి మీదుగా కోడూరు తోపు వరకు రూ. 1,740 కోట్లతో 342 జాతీయ రహదారి పనులు జోరుగా జరుగుతున్నాయన్నారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే కోసం సుమారు 334 కిలోమీటర్ల మేర కర్నాటక రాష్ట్రం నుంచి విజయవాడ రహదారి మేదరమెట్ల వరకు రోడ్డు వేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ముద్దనూరు నుంచి కదిరి, ఓడీచెరువు మీదుగా 4 లేన్ల రోడ్డు పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తి కేంద్రంగా జిల్లా చేయటం ఈ ప్రాంత వాసులకు పెద్ద వరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, బూత్ లెవల్ కన్వీనర్లు, సభ్యులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

ధర్మవరం రూరల్: పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కనంపల్లి, పోతులనాగేపల్లి, సీసీ కొత్తకోట, నిమ్మలకుంట, మోటుమర్ల, కత్తేవారి కొట్టాల గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయంతో పాటు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా గుర్తింపు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దే అన్నారు. చంద్రబాబు హయాంలో పథకాలు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాత్రమే పొందారన్నారు. జన్మభూమి కమిటీలు లంచాలు తీసుకొని అర్హులకు అన్యాయం చేశాయన్నారు.

గ్రామ స్వరాజ్యం సాకారం..

గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం జగనన్న పాలనలో సాకారమవుతోందన్నారు. పోతులనాగేపల్లి, సీసీ కొత్తకోట పంచాయతీలకు సంబంధించి రూ.4.17 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు చెందిన శిలా ఫలకాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పోతులనాగేపల్లి, సీసీ కొత్తకోట పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు, కాంపౌండ్ నిర్మాణాలకు రూ. 63 లక్షలు, అలాగే సచివాలయ నిర్మాణానికి రూ.43.60 లక్షలు, రైతు భరోసా కేంద్రం ఏర్పాటుకు రూ.23.94 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.20.80లక్షలు, పాలశీతలీకరణ కేంద్రంకు రూ. 17.67 లక్షలు, కమ్యూనిటి టాయిలెట్లకు రూ. 3 లక్షలు, పోతులనాగేపల్లి,సీసీ కొత్తకోటలలో తాగునీటి సౌకర్యం కోసం రూ. 28.70లక్షలు, మన బడి నాడు నేడుకు సీసీకొత్తకోటకు రూ.40 లక్షలు, అలాగే పోతులనాగేపల్లికి రూ. కోటి 70 లక్షలు, సీఎంఆర్‌పీ నిధి కింద రూ.7లక్షలు ఈ రెండు పంచాయతీలకు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ యోగీశ్వరి దేవి, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ పాటిల్ చెన్నక్రిష్టారెడ్డి, మండల కన్వీనర్ రామయ్య, ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, మండల సచివాలయాల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు రంగారెడ్డి, శంకర్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, నర్సిరెడ్డి, శివారెడ్డి, పోతిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, నిమ్మలకుంట రామాంజి, ప్రకాష్, రమణ, సుదర్శన్‌రెడ్డి, గరుడంపల్లి విశ్వనాథరెడ్డి, వెంకటేష్, చెన్నారెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

పోస్టర్ల విడుదల

గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. జనవరి 7న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం వాల్‌పోస్టర్లను బుధవారం మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో జీపీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసుల నాయక్, రాయలసీమ జిల్లాల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సుమతి భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు విరివిగా ప్రోత్సాహకాలు

ధర్మవరం రూరల్: తోలుబొమ్మల కళను అమెరికా దాకా తీసుకెళ్లి ఉమ్మడి జిల్లా కీర్తి చాటడం గర్వకారణమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, తోలుబొమ్మల కళాకారుడు దళవాయి చలపతిని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తోలుతో వేసిన కళాకృతులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన తోలు బొమ్మల కళతో పద్మశ్రీ అవార్డును అందుకున్న దళవాయి చలపతి ధర్మవరం నియోజకవర్గంలో ఉండడం తమకు గర్వకారణమన్నారు. తోలు బొమ్మల కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కళలను, కళాకారులను ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నేడు దివ్యాంగుల దినోత్సవం

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తి సమీపంలో ఉన్న పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ షఫీ పేర్కొన్నారు. బుధవారం కరపత్రాలు తహసీల్దార్ నవీన్ కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. సత్యసాయి సూపర్ ఆసుపత్రి నుంచి పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమౌతుందన్నారు. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి కన్వీనర్ షఫీ, రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నన్నారి పంట పరిశీలన

ముదిగుబ్బ: మండల పరిధిలోని చెంచుగారిపల్లిలో రైతులు చెన్నక్రిష్టారెడ్డి, నారాయణరెడ్డి సాగు చేసిన నన్నారి పంటను జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ పరిశీలించారు. పంట మార్కెటింగ్‌పై అవగాహన కల్పించారు. చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, ఏఓ లక్ష్మినరసింహులు, ఏఈఓ షరీఫ్, వీఏఏ మోహన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

ధర్మవరం: ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలంటే వైఎస్ జగన్‌నే మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, వార్డు సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 30వ వార్డులో బుధవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నా ప్రజలకు చేసింది లేదన్నారు. పేదవాళ్ల బతుకులు మార్చాలని జగన్ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. అనంతరం వార్డులో చేసిన అభివృద్ధి పనుల బ్యానర్ విడుదల చేశారు. ఇంటింటా తిరుగుతూ పాలనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రమాదేవి, బాలం ఓబులమ్మ, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వేముల అమర్‌నాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

బత్తలపల్లి: గ్రామాల్లో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామని ఎంపీడీఓ సాయిమనోహర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని సంజీవపురం, ఈదుల ముష్టూరు గ్రామ సచివాలయాల ఆవరణంలో సర్పంచులు కమతం వరలక్ష్మీ, చెడిపోతుల గోపాల్ అధ్యక్షతన 'వికసిత్ భారత్ సంకల్పయాత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలను నిర్వహించారు. పీఎం కిసాన్, ఆహార భద్రత, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, పీఎంజేవై, ఐఏవై, ఐకేపీ, జల్‌జీవన్ మిషన్ తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. గ్రామసభలో వైద్య ఆరోగ్య శిబిరంతో పాటు వంట గ్యాస్‌పైన కౌంటర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ దివాకర్, సీహెచ్‌ఓ రాజశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మీ, ఏపీఎం సుదర్శన్‌రాజు, ఏఓ ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కమతం ఈశ్వరయ్య తదితరులున్నారు.

ఇష్టపడి చదివితే లక్ష్యసాధన సులువు

తనకల్లు: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే సులువుగా లక్ష్యాన్ని చేరుకోవచ్చని జెడ్పీ సాంఘిక సంక్షేమ జిల్లా స్థాయి కమిటీ (స్టాండర్డ్ కమిటీ మెంబర్) సభ్యురాలు, కదిరి జెడ్పీటీసీ భూక్యా రాధాబాయి అన్నారు. మండల పరిధిలోని సీజీ ప్రాజెక్టు గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు బుధవారం స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన బాలికలకు చదువే పెద్ద ఆస్తి అని, బాగా చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తుండడం హర్షించదగిన విషయమన్నారు. కదిరి బాలికల గురుకుల పాఠశాల వార్డెన్ యశోదమ్మ సహకారంతో పదవ తరగతి చదువుతున్న గిరిజన బాలికలను ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణానాయక్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటరు నమోదుపై ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కదిరి అర్బన్: ఎలెక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరుగా నమోదుపై అవగాహన కల్పించేందుకు బుధవారం పట్టణంలో ఎన్నికల అధికారులు ర్యాలీ నిర్వహించారు. బాలికల కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభమై అంబేడ్కర్ సర్కిల్ వరకూ సాగింది. మానవహారం ఏర్పాటు చేశారు. ర్యాలీలో ఆర్డీఓ సన్నీ వంశీక్రిష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓటరుగా నమోదు చేసుకోవడం, ఓటు విలువను ప్రతి ఒక్క ఓటరు తెలుసుకోవాలన్నారు. యువతరం ఓట్లు ప్రగతికి మెట్లు అని నినాదాలు చేశారు. 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ సునీత, ఎలెక్షన్ డిప్యూటీ తహసీల్దార్ ముకుందా, మండల విద్యాధికారులు చెన్నక్రిష్ణ, ఓబుల్‌రెడ్డితో పాటు పలువురు మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్‌కు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తి అర్బన్: గ్రామంలో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారిన వలంటీర్‌కు పెద్ద కష్టం వచ్చింది. ఆర్థిక సాయం చేయమని వేడుకుంటోంది. పుట్టపర్తి మండలం మార్లపల్లికి చెందిన హరిజన అంజలీకి గుండె సంబంధిత వ్యాధి సోకింది. పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించినా బాగు కాలేదు. తీవ్ర ఇబ్బంది పడుతోంది. రాచువారిపల్లి, మార్లపల్లి గ్రామాల్లో పని చేస్తున్న సచివాలయ సిబ్బంది బుధవారం రూ.10 వేల ఆర్థిక సహాయం చేశారు. దాతలు ఉంటే ఆర్థిక సాయం చేయాలని వలంటీర్ అంజలీ వేడుకుంటోంది.

ఉపాధి హామీ పనులపై సమీక్ష

గాండ్లపెంట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పథకం పనులపై బుధవారం ఏపీడీ శివశంకర్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనుల్లో భాగం ఫారంపాండ్లు, పండ్లతోటల పెంపకం చేపట్టే రైతులను గుర్తించాలన్నారు. ప్రతి గ్రామంలో పనులపై అవగాహన కల్పించి కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. సమావేశంలో ఏపీఓ మంజునాథ్, ఈసీ సుబ్బారెడ్డి, క్షేత్ర, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పనులను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలి


వేతనదారులకు సూచనలిస్తున్న ఏపీఓ చంద్రశేఖర్

ఎన్‌పీకుంట: ఉపాధిహామీ పథకం ద్వారా అమలయ్యే పనులను, పథకాలను వేతనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ చంద్రశేఖర్ సూచించారు. ఉపాధిహామీ పథకం కింద ధనియానిచెరువు పంచాయతీలో జరుగుతున్న పూడికతీత పనులను ఆయన బుధవారం పరిశీలించారు. గ్రామాలలో పనులు చేపట్టి కూలీల సంఖ్యను మరింత పెంచడానికి కృషి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సూచించారు. పనుల్లో పారదర్శకత పాటించాలన్నారు. అనంతరం వేతనదారుల మస్టర్లను తనిఖీ చేసి, హాజరు లెక్కించారు.

కార్మికులకు స్వెట్టర్ల పంపిణీ


స్వీపర్లకు స్వెట్టర్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తనకల్లు: వైఎస్సార్ సీపీ నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త ఎంజీ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక 30 పడకల ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ డైరెక్టర్ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎంజీ రెడ్డి అనేక సేవా కార్యక్రమాలను చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం తనకల్లు పంచాయతీ కార్యాలయం, బాలసముద్రం గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న స్వీపర్లకు స్వెటర్లు, పలువురు మహిళలు, వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. కదిరి మాధవ గురుకులంలోని అనాథ బాలురతో కేక్ కట్ చేయించి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు విజయ్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు సమరసింహారెడ్డి, ఎంపీటీసీ అమర్ కార్తికేయ, కిషోర్, ప్రసాద్, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

బత్తలపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాల గురించి ప్రజలకు వివరించేందుకు ఇంటింటా ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని సంగాల, ఓబుళాపురం పంచాయతీలలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పర్యటిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగాల, వరదాపురం, విశ్వనాథపురం, చిన్నేకుంటపల్లి, ఓబుళాపురం, రామాపురం, కోడేకండ్ల గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.

బీమా చెక్కు అందజేత


లక్ష్మీదేవికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: వంకరకుంట గ్రామానికి చెందిన రైతు బెడుదూరి గోపాల్‌రెడ్డి(45) రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఈయన నల్లమాడ సహకార పరపతి సంఘం (సొసైటీ)లో పంటరుణం కలిగివున్నాడు. పంటరుణం కలిగిన రైతులకు సహకార సంఘం ఆధ్వర్యంలో బీమా సౌకర్యం కల్పిస్తారు. ప్రమాదవశాత్తు రైతు మృతిచెందితే ఆ కుటుంబానికి బీమా వర్తిస్తుంది. ఈ మేరకు మృతుడు గోపాల్‌రెడ్డి కుటుంబానికి జనతా ఇన్సూరెన్స్ కింద రూ. 2 లక్షలు మంజూరు కాగా ఈ మొత్తానికి చెందిన చెక్కును బుధవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి మృతుడి భార్య లక్ష్మీదేవికి అందజేశారు. బీమా సొమ్మును సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల చదువులు, కుటుంబ అవసరాలకు వినియోగించాలని ఎమ్మెల్యే సూచించారు. సహకార సంఘం అధ్యక్షులు ఏ.గంగిరెడ్డి, సీఈఓ కేశప్ప, సిబ్బంది ఆదినారాయణ, వంకరకుంట గ్రామ సర్పంచ్ కుళ్లాయప్ప, వైఎస్సార్ సీపీ నాయకులు ఓబిరెడ్డి, చిన్నాగప్ప, కేశవ తదితరులు పాల్గొన్నారు.

రూ. 5 వేల కోట్లతో అభివృద్ధి


సంక్షేమ పథకాలు వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ధర్మవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ధర్మవరం నియోజకవర్గంలో రూ.5 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశారని, రూ.2 వేల కోట్లకుపైగా ప్రజల ఖాతాల్లోకి వివిధ సంక్షేమ పథకాల ద్వారా జమ చేశారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు, యువ నాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. పట్టణంలోని 17వ వార్డు గీతానగర్‌లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్, ధర్మవరానికి ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఎందుకు కావాలంటే అనే కరపత్రాలను ప్రజలకు అందించి చేసిన అభివృద్ధిని వివరించారు. ఐదేళ్ల కాలంలో గతంలో ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధిని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేసి చూపించారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, కేతాలోకేష్, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు నీలూరి ప్రకాష్, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత


మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు

ధర్మవరం అర్బన్/కనగానపల్లి: విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన హీరో ప్రభాస్ అభిమాని బాలరాజు కుటుంబానికి ధర్మవరం ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు రూ.2 లక్షల ఆర్థికసాయం అందించారు. బుధవారం బాలరాజు గ్రామం మామిళ్లపల్లికి వెళ్లి అతని భార్యకు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణులకు ఉచిత కంటి పరీక్షలు

పుట్టపర్తిటౌన్: కొత్తచెరువు మండలం ఇరగంపల్లి, వంగంపల్లిలో బుధవారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభాత్ రూరల్ డవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సత్యసాయి భక్తురాలు మౌనిక అన్నాముల్లర్ అనహాట ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. 45 మందికి పరీక్షలు చేసి, 16 మందికి మందులు పంపిణీ చేశారు. 18 మందికి కంటి అద్దాలు అందించారు. పీఆర్‌డీఎస్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ బషీర్ అహమ్మద్, అనురాధా తదితరులున్నారు.